క్లుప్తంగా

## వెండి శఠగోపం సమర్పణ



పామర్రు: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలోని షిర్డీ సాయిబాబా ఆలయానికి దాతలు వెండి శఠగోపాన్ని శుక్రవారం బహూకరించారు. విజయవాడకు చెందిన బూరెల లోకనాథం, శ్రీలక్ష్మీ దంపతుల కుమార్తెలు లాస్య, వంశీకళ సౌజన్యంతో సుమారు రూ.40 వేల విలువ గల వెండి శఠగోపం, వెండి ప్లేటును బహూకరించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు కోటి పాండు రంగారావు, వరదా అప్పారావు, సభ్యులు ఊటుకూరి ఉమా మహేశ్వరరావు, మేకా పేరయ్య, కూనపరెడ్డి చెన్నారాయుడు, కె. దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా శివముక్కోటి వేడుకలు



తోట్లవల్లూరు: తోట్లవల్లూరులోని భ్రమరాంబ చెన్నమల్లికార్జునస్వామి ఆలయంలో శివముక్కోటి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారు వేకువజామున 5.30 గంటలకు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధికసంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ వైస్ చైర్మన్ శివలెంక గౌరీశంకర్, మేనేజర్ శశిధరప్రసాద్ పర్యవేక్షించారు.

## రేణుకా పరమేశ్వరునికి అన్నాభిషేకం



పామర్రు: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలోని రేణుకా పరమేశ్వరునికి పుష్య మాసం పౌర్ణమి శుక్రవారాన్ని పురస్కరించుకుని స్వామికి అన్నాభిషేకం నిర్వహించారు. తొలుత ఆలయంలోని స్వామిని ఆవుపాలతో అభిషేకించారు. అనంతరం దేవి శాంతి హోమం నిర్వహించారు. భక్తులు జోగి సురేష్‌కుమార్, నాగ మల్లేశ్వరీ దేవి దంపతుల ఆధ్వర్యంలో స్వామికి అన్నాభిషేకం వైభవంగా నిర్వహించారు. అన్నాభిషేకం జరిగిన అన్నంతో భక్తులకు అన్నసమారాధన చేశారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు కోటి పాండురంగారావు, వరదా అప్పారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొండలమ్మ సన్నిధిలో చండీ హోమం



గుడ్లవల్లేరు: వేమవరం కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో చండీ హోమం శుక్రవారం ఆలయ ఈఓ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారి భక్తుల సర్వ శ్రేయస్సు, ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధికి ఈ హోమం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శరత్‌చంద్ర, వైఎస్సార్ సీపీ గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం

- ఎమ్మెల్యే డీఎన్నార్
- కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ వారోత్సవాలు
- నూతన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ



ముదినేపల్లిలో లబ్ధిదారులకు పింఛన్ల సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



తోట్లవల్లూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ముదినేపల్లి రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొత్త లబ్ధిదారులకు పింఛన్లు శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా రాష్ట్రంలో 64 లక్షల మందికి పైగా సామాజిక పింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత టీడీపీ పాలనలో పింఛన్లు పొందడానికి అర్హులైన ప్రజలు అనేకపాట్లు పడేవారని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు ఇవ్వడమే కాకుండా రూ.1000 ఉన్న పింఛన్ రూ.2,750కి పెంచారని వివరించారు. ఆర్థికంగా భారమైనప్పటికీ ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు ఇళ్ల వద్దే పింఛన్లను ఇస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముదినేపల్లి మండలంలో 286 మందికి మంజూరైన నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు, సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పింఛన్ వారోత్సవాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన 212 మంది లబ్ధిదారులకు వారు పింఛన్లను శుక్రవారం అందజేశారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరుడు కైలే జగదీష్, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పమిడిముక్కల: కుల, మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తోందని జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి అన్నారు. పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా వీరంకిలాకు కల్యాణ మండపంలో నూతనంగా మంజూరైన పెన్షన్ లబ్ధిదారులు పింఛన్లను అందజేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ మండలంలో 262 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరయ్యాయని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు కైలే జగదీష్, ఎంపీడీఓ సుధాప్రవీణ్, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

- కనుమూరు(పామర్రు): కనుమూరు గ్రామంలో పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా నూతనంగా మంజూరైన పెన్షన్‌దారులకు పింఛన్లను శుక్రవారం ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె. స్వరూపరాణి అందజేశారు. వారు మాట్లాడుతూ అవ్వా తాతలకు ప్రతి నెలా ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందజేస్తుండటంతో వారి ఆనందానికి అవధులు లేవని అన్నారు. సచివాలయ కన్వీనర్లు యార్లగడ్డ వెంకటేశ్వరరావు(కొండ), తలచట్ల ఆంజనేయులు, దిరిశన ఉషారాణి, ఎంపీటీసీ యార్లగడ్డ పావని, సర్పంచ్ సుఖవేణి, నాయకులు యార్లగడ్డ రవీంద్రబాబు, ఎం విశ్వనాథశర్మ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

ఎమ్మెల్యే డీఎన్నార్



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు(కలిదిండి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మూడున్నరేళ్లలో గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. సర్పంచ్ గండికోట ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యురాలు మూర మణిమ్మ ఆధ్వర్యంలో కలిదిండి మండలం చినతాడినాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పథకాలు పొందిన లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేసి ఎమ్మెల్యే మాట్లాడారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల ముంగిటకు పాలనను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం ఏపీలో అమలవుతోన్నా సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి సాధించాలని సూచించారు. గ్రామ పాఠశాలలో స్ఫూర్తి స్టడీ మెటీరియల్ పుస్తకాలను పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. తొలుత దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, వైస్ చైర్మన్ పాము రవికుమార్, వైస్ ఎంపీపీ కనకదుర్గారాణి, ఉప సర్పంచ్ యళ్ల స్టీఫెన్, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు గద్దె ఆనంద్, తహసీల్దారు తేజోమణి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించండి

పెదపారుపూడి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేసేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. ఎంపీపీ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణ పనులపై అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి జనవరి నెలాఖరు కల్లా అన్ని గ్రామాల్లో బేస్‌మెంట్ పనులు ఖచ్చితంగా పూర్తి చేసేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఇళ్లు నిర్మించిన వెంటనే బిల్లులు వచ్చేలా తాను కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల వారీగా సమావేశం నిర్వహించి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఎంపీడీఓ టి. సీతామహాలక్ష్మీ, సూపరింటెండెంట్ రమణారావు, మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



పోలీసులు వెలికితీసిన మృతదేహం

కైకలూరు: స్థానిక వెలంపేట కాలనీ, గంగానమ్మ గుడి సమీపంలో రైల్వే ట్రాక్ కింద నీటిబోదెలో వ్యక్తి మృతదేహాన్ని టౌన్ పోలీసులు శుక్రవారం వెలికితీశారు. శరీరం కుళ్లిపోవడంతో మూడు రోజుల కిందటే వ్యక్తి మృతిచెంది ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మృతుడి వయస్సు 40 నుంచి 50 సంవత్సరాలు మధ్య ఉంటుంది. షాట్, పసుపు కలర్ షర్టు ధరించి ఉన్నాడు. ఇటీవల సంబంధిత వ్యక్తి అతిగా మద్యం సేవించి రైల్వే ట్రాక్ వద్ద కనిపించాడని, మద్యం మత్తులో నీటిలో పడి మరణించి ఉంటాడని స్థానికులు చెబుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 94407 86434, 94407 96433 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## సుబ్బారాయుడికి 3.5 కిలోల వెండి సమర్పణ



ముదినేపల్లి రూరల్: సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి దాతలు శుక్రవారం విరాళమందించారు. జిల్లాలోని కలిదిండి మండలం కాళ్లపాలెంకు చెందిన పేటేటి రాజేష్, సింధుభార్గవి దంపతులు రాధశ్రీ పేరున 3.528 కిలోల వెండిని అంతరాలయ ముఖద్వారం వెండి తాపడం నిమిత్తం విరాళంగా ఆలయ చైర్మన్ కొంతి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు బండి సత్యనారాయణ, రంగిశెట్టి కొండా, సింగరాయపాలెం సర్పంచ్ బోయిన విమలరామరాజు, పేటేటి రమణబాబు, నాగరాజు, కిషోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శిల్ప కళాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రోత్సాహం



వృద్ధ కళాకారులను సత్కరిస్తున్న చైర్‌పర్సన్

కేసరపల్లి(గన్నవరం): కేసరపల్లి శివారు వెంకట నరసింహాపురం కాలనీలోని సత్య వెంకట వినాయక శిల్పశాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి సందర్శించారు. శిల్పశాలలో తయారు చేసిన వస్తువులను పరిశీలించిన ఆమె కళాకారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కళాకారులు మాట్లాడుతూ తాము తయారు చేసిన వస్తువులను లేపాక్షి ఎంపోరియం ద్వారా కొనుగోలు చేయాలని, బొమ్మలకు పెయింటింగ్ వేసే మిషన్లను రాయితీపై సరఫరా చేయాలని, ఎగ్జిబిషన్లలో కళాకారులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శనలకు, విక్రయాలకు అవకాశం కల్పించాలని, బ్యాంకుల ద్వారా రాయితీపై రుణాలు, ఆధునిక బొమ్మల డిజైన్స్‌పై శిక్షణ ఇవ్వాలని కోరారు. అనంతరం వృద్ధ కళాకారులు ఆరిపాక అప్పలాచారి, లక్ష్మీని వైస్ చైర్మన్ దుశ్శాలువాలతో సత్కారించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బడిగించల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

మండవల్లి: సంక్రాంతి సందర్భంగా జూదం వద్దు, సంప్రదాయ క్రీడలే ముద్దు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గన్నవరం గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ప్రారంభించారు. ఉనికిలి - నందిగామలంక జట్లు పోటీపడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ పండుగ దినాల్లో యువత ఆలోచనలు చెడు వ్యాపకాల వైపు మళ్లకుండా క్రీడా పోటీలు ఏర్పాటు చేసిన మండవల్లి పోలీసులను అభినందించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), సీఐ వైవీవీఎల్ నాయుడు, ఎస్ఐ టి.రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, కొల్లా కృష్ణ, బి.యేసోబురాజు, జ్యోతిబాబు, జి.మురళీకృష్ణ, ఎం.సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మొవ్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

మొవ్వ: వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని కమ్యూనికేషన్ సర్వీస్ ప్రాజెక్టుల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేఆర్ మంజుల తెలిపారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆమె మాట్లాడారు. విజయవాడలో కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఎస్సీ బీజెడ్‌సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని పి. వాణి కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకురాలు ఎం.నాగపరమేశ్వరి పర్యవేక్షణలో చేసిన కెమిస్ట్రీ హజార్డ్స్ ఇన్ అగ్రికల్చర్ అండ్ సేఫ్టీ మెజర్స్ అంశానికి రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించిందని చెప్పారు. బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె. హేమచంద్రారెడ్డి, కళాశాలల కమిషనర్ పి.పోలా భాస్కర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, రూ.10 వేల నగదు బహుమతిని అందుకుందని వివరించారు. విద్యార్థిని పి. వాణిని అధ్యాపకులు శుక్రవారం కళాశాలలో అభినందించారు.

## జీవన ఎరువుల తయారీపై అవగాహన

మండవల్లి: అల్లినగరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రయినర్ పృథ్వీ, డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో జీవన ఎరువుల తయారీపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఇది ఉపయోగించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో పీఆర్పీ నాగవిజయ, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి



పామర్రు: పామర్రు సబ్ ట్రెజరీ కార్యాలయం పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లను బయోమెట్రిక్ ద్వారా అందజేయాలని సబ్ ట్రెజరీ ఆఫీసర్ పి. శోభన్‌బాబు అన్నారు. స్థానిక ఎస్‌టీఓ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని శుక్రవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లను బయోమెట్రిక్ ద్వారా అందజేసే విధానం ఆన్‌లైన్‌లో ప్రారంభమైందన్నారు. బయోమెట్రిక్ విధానం చేయించుకోదలచిన వారు తమ ఆధార్ నెంబర్‌తో లింక్ అయిన సెల్‌ఫోన్, విశ్రాంత ఉద్యోగి ఐడీ నెంబర్, ఆధార్‌కార్డు, పీపీఓ నెంబర్‌ను తమ వెంట తీసుకురావాలన్నారు. ఫిబ్రవరి నెలాఖరు లోగా పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లను కార్యాలయంలో అందజేయాలని చెప్పారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి బయోమెట్రిక్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్‌ను అందజేశారని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి. ప్రేమ్‌రాజు, జూనియర్ అసిస్టెంట్ బి. మనోహర్ బాబు, సంఘ అధ్యక్షుడు ఎస్. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

పామర్రు: అడ్డాడ గ్రామంలోని జెడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు జెడ్పీ చైర్‌పర్సన్ సౌజన్యంతో రూపొందించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను జెడ్పీటీసీ కె. స్వరూపరాణి, సర్పంచ్ పామర్తి త్రినేత్రిశుక్రవారం అందజేశారు. వారు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు రాసే వారికి ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఎఎస్‌ఎస్ అధ్యక్షుడు బలుసు హరికిరణ్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు జి. రత్నకుమారి, హెచ్‌ఎం డి. పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌ఏ-1 పరీక్షల పరిశీలన

ముదినేపల్లి రూరల్ : మండలంలోని వడాలి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో నిర్వహిస్తోన్న ఎస్‌ఏ-1 పరీక్షలను కాంప్లెక్స్ చైర్మన్ బీఎస్ నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని దేవరం ప్రాథమిక పాఠశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ప్రశ్నపత్రాల్లో ఎలాంటి సందేహాలున్నా ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ పరిధిలో పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

# వైఎస్సార్ గ్రీన్ విలేజ్‌కు మౌలిక వసతులు

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ గ్రీన్ విలేజ్ కాలనీలో లబ్ధిదారులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. గ్రీన్ విలేజ్‌లో రూ.21.80 లక్షలతో నిర్మించనున్న డాక్టర్ వైఎస్సార్ వెల్నెస్ సెంటర్‌కు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కాలనీలో ఇప్పటికే సచివాలయం, ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. మరో రెండు పాఠశాలలు, రెండు అంగన్‌వాడీ భవనాలు, డిజిటల్ లైబ్రరీకి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, పార్టీ నాయకులు చేబోయిన వీర్రాజు, బూరుబోయిన శ్రీనివాసరావు, మోహనరావు, చవలి రజనీకాంత్, బుర్ల పోతురాజు, సన్నిది కృష్ణ, మాడపాటి చింతయ్య, అధికారులు పాల్గొన్నారు. కైకలూరులో తహసీల్దార్ కార్యాలయ నూతన భవన శ్లాబ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. తహసీల్దార్ బి.మురళీకృష్ణ, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



జగనన్న గ్రీన్ విలేజ్‌లో వెల్‌నెస్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

ఎంపీడీఓ వెంకటరమణ



దొండపాడు జగనన్న కాలనీలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటరమణ

గుడివాడరూరల్: ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీఓ అనగాని వెంకట రమణ అన్నారు. దొండపాడు జగనన్న కాలనీలో శుక్రవారం ఆమె ఇళ్ల నిర్మాణాలను, వాటి పురోగతిని గృహ నిర్మాణ శాఖాధికారులతో కలిసి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులతో పాటు లబ్ధిదారులతో నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను సంబంధిత శాఖాధికారులు విజయవంతం చేసి ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులతో చర్చించి వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గద్దే రాము, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వాస్పత్రుల్లో విజిలెన్స్ తనిఖీలు



ముదినేపల్లి పీహెచ్‌సీలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ సీఐ విల్సన్, ఎస్ఐ రంజిత్‌కుమార్

కైకలూరు/ముదినేపల్లి రూరల్: ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు అందుతున్న సేవలు, పారిశుద్ధ్యం, భోజన వసతి, మందులు, రికార్డులు వంటి పలు అంశాలను ఏలూరు జిల్లా విజిలెన్స్ డీఎస్పీ శింగలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రెండు బృందాలుగా కైకలూరు సీహెచ్‌సీ, ముదినేపల్లి పీహెచ్‌సీలను శుక్రవారం తనిఖీ చేశారు. కైలూరు సీహెచ్‌సీలో రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను డీఎస్పీ వెంకటేశ్వరరావు నమోదు చేసుకున్నారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ గదులు, థియేటర్‌ను పరిశీలించారు.

ముదినేపల్లి పీహెచ్‌సీలో విజిలెన్స్ సీఐ విల్సన్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్ఐ సీహెచ్ రంజిత్‌కుమార్, విజిలెన్స్ ఏఈ తోట శ్రీనివాసరావు, కైకలూరు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ వి.రాంబాబు, డాక్టర్లు దుర్గా ప్రసాద్, నీలిమ, కీర్తి, హెడ్ నర్సు సీహెచ్ వర్జీనియా, జూనియర్ అసిస్టెంట్ దీపక్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



ముదినేపల్లి రూరల్: విష జ్వరాలు ప్రబలకుండా ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కైకలూరు సబ్ యూనిట్ మలేరియా వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. పెదపాలపర్రులో సర్పంచ్ గంటా రాకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి మలేరియా జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో దోమలు ఉంటే వ్యాధులు ప్రబలే ప్రమాదముందని చెప్పారు. ప్రధానంగా మలేరియా వ్యాప్తికి దోమలు కారణమన్నారు. దోమల నివారణకు ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది శరణ్య, నూర్జహాన్, ఏఎం రాజ్యలక్ష్మి, మోహన్‌కృష్ణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ప్రకటన

[illegible]

CH.NLPV [illegible]

## శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం



కొల్లేటికోట, కైకలూరు మండలం, ఏలూరు జిల్లా

### టెండర్ ప్రకటన

ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ ప్రకారంగా ది. 20-01-2023వ తేదీ ఉదయం గం. 10-00 ల నుండి మధ్యాహ్నం గం. 2-00 ల వరకు టెండర్ షెడ్యూల్ ఇచ్చుట మరియు మధ్యాహ్నం గం. 3-00ల లోపు టెండర్ షెడ్యూల్ తీసుకున్న వారు టెండర్లను దేవస్థానం వారు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లో వేయుట, తదుపరి మధ్యాహ్నం గం. 3-00 లకు హాజరయిన టెండర్ దారుల సమక్షంలో శ్రీ తనిఖీ అధికారి దేవదాయ ధర్మదాయ శాఖ, గుడివాడ వారి పర్యవేక్షణలో సదరు సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే టెండర్ బాక్స్‌ను తెరువబడును. ఆసక్తిగలవారు టెండర్లలో పాల్గొనగలరు.

| వ. నెం. | టెండర్ వివరములు | పాట కాలపరిమితి | దరావత్తు మొత్తం రూ.లో |
|---|---|---|---|
| 1. | తాటియాకు పందిళ్ళు వేయుటకు మరియు క్యూ లైన్లు కట్టుటకు | ది. 18-02-2023 నుండి ది. 30-06-2023 వరకు | రూ. 10,000/- |
| 2. | ఎలక్ట్రికల్ లైటింగ్, చాందిని డెకరేషన్ మరియు సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయుటకు | ది. 18-02-2023 నుండి ది. 20-03-2023 వరకు | రూ. 10,000/- |
| 3. | టెంపరరీ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయుటకు | ది. 18-02-2023 నుండి ది. 20-03-2023 వరకు | రూ. 5000/- |
| 4. | శ్రీ అమ్మవారి జాతర ఉత్సవములలో వాటర్ ట్యాంక్‌తో రోడ్లు తడుపుటకు | ది. 20-02-2023 నుండి ది. 07-03-2023 వరకు | రూ. 5,000/- |
| 5. | శ్రీ అమ్మవారి జాతర ఉత్సవములలో అన్నదానం వంటలు చేయుటకు | ది. 20-02-2023 నుండి ది. 07-03-2023 వరకు | రూ. 5,000/- |
| 6. | శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివరాత్రి సందర్భంలో లైటింగ్ డెకరేషన్ మరియు సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయుటకు | ది. 16-02-2023 నుండి ది. 15-03-2023 వరకు | రూ. 10,000/- |

గమనిక: పైన తెలిపిన టెండర్‌లకు సంబంధించిన టెండర్ షెడ్యూల్ ది. 20-01-2023వ తేదీ ఉదయం గం. 10-00ల నుండి మధ్యాహ్నం గం. 2-00 లోపు రూ. 100/-లు చెల్లించి దేవస్థానము కార్యాలయములో తీసుకొనవలయును. టెండర్లు తీసుకున్న వారు ముందుగా పైన తెలిపిన విధముగా దరావత్తు చెల్లించి పూర్తిచేసిన టెండర్లను దేవస్థానం వారు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లో మధ్యాహ్నం గం. 3-00ల లోపు వేయవలెను. తదుపరి మధ్యాహ్నం గం. 3-00లకు హాజరు అయిన టెండర్ దారుల సమక్షంలో టెండర్ బాక్స్‌లను తెరువబడును. ఇతర వివరములకు దేవస్థానం వారి కార్యాలయము పనివేళలలో స్వయంగా గాని ఫోన్ ద్వారా గాని అడిగి తెలుసుకొనగలరు.

శ్రీ అమ్మవారి సేవలో

శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం
ది. 05-01-2023

శ్రీ పులవర్తి లక్ష్మణ్, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

సం/- కె.వి. గోపాలరావు, కార్యనిర్వహణాధికారి, ఫోన్ : 97059 27116